# బ్రిటన్‌లో ఉగాది వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న బాలకృష్ణ

లండన్: స్థానికఫెయిర్‌లాప్స్‌లో శనివారం తెలుగు అసోసియేషన్ (తాల్) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లావాసులు శనివారం నందన నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జిల్లావాసి అయిన తాల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ దానోజు రాములు ఈ వేడుకలను నిర్వహించారు. ముందుగా యాదా శ్రీనివాసశర్మ పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో తెలుగు మహిళ స్మిత, లండన్‌కు చెందిన క్లేయర్ ప్రదర్శించిన కూచి పూడి, పాశ్చాత్య నృత్యం (ఫ్యూజన్) మేళవింపు ఆకట్టుకుంది. సినీ గాయకులు మాళవిక, శ్రీకృష్ణ పాడిన గీతాలు మైమరపించాయి. ప్రముఖ జానపద కళాకారుడు గోరటి వెంకన్న ఆలపించిన "వానొచ్చెనమ్మా... వరదొచ్చెనమ్మా" పాటకు ప్రేక్షకుల కరతాళ ధ్వనులు మిన్నంటాయి.




ముఖ్యంగా డాక్టర్ జ్యోత్స్న ఆంగ్లేయులతో కలిసి నిర్వహించిన వయోలిన్, గిటార్, జాస్, కీబోర్డుల జుగల్‌బందీ అపురూపంగా సాగింది. ఇంకా సుశ్మిత బృందం శాస్త్రీయ, జానపద నృత్యంలో "వెంకటగిరి జరి చీర కట్టుకుని, వంకజడల మల్లేపూలు పెట్టుకుని తెలుగింటి ఆడపిల్ల వచ్చింది" అంటూ పాడిన పాట అలరింపజేసింది. టీవీ యాంకర్ అశ్విని ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో సినీనటులు నందమూరి బాలకృష్ణ, ఇండియన్ హైకమిషనర్ తారక్‌చంద్, లండన్ రెడ్‌బ్రిడ్జి మేయర్ హెలెన్‌క్రిస్, తాల్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, మహేష్‌లు తెలిపారు. కవి, రచయిత శివారెడ్డి, సభ్యులు రవికాంత్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎల్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగువారందరినీ ఒక్కచోట చేర్చాలని...



ఇక్కడ పనిచేస్తున్న తెలుగువారందరినీ ఒక్కచోట చేర్చి మన పండుగలు, సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించాలని 2005లో తాల్ ప్రారంభించాను. అప్పటినుంచి ప్రతి సంవత్సరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.
- దానోజు రాములు, తాల్ ఫౌండర్, జిల్లావాసి

ఊరు విడిచి... వాడ విడిచి



ఊరు విడిచి వాడ విడిచి ఇంతదూరం వచ్చాం. తెలుగువారు కనిపిస్తే ఆప్యాయంగా పలుకరించుకుంటారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగలను నిర్వహించి, తెలుగువారందరినీ ఒక్కచోట కలిసే అవకాశం కల్పించడం హర్షించతగింది.
- రవికాంత్ బాబు, జిల్లావాసి

e-paper
click to download
Download సాక్షి Toolbar
%%CACHEBUSTER%%
ఉద్యోగ అవకాశాలు
Digital Marketing:
To Advertise in the site
Contact No:+91 9603462716
digitalmarketing@sakshi.com

**More Headlines**


| | |
|---|---|
| ▪ డాలస్‌లో 'మిథునం' ఆడియో విడుదల | ▪ భారత సంతతి వ్యక్తి మృతి |
| ▪ షారుఖ్‌కు యేల్ వర్సిటీ విశిష్ట సభ్యత్వం | ▪ వేద సాంస్కృతిక కేంద్రాన్ని కూల్చొద్దు |
| ▪ ఆస్ట్రేలియాలో ఇద్దరు భారతీయులు మృతి | ▪ పాక్‌లో 23 మంది భారత జాలర్ల అరెస్ట్ |